ఆధునిక టెక్నాలజీలైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లర్నింగ్, డీప్ లర్నింగ్, డేటా సైన్స్ తదితరాలు మేనేజ్‌మెంట్ విద్యలో కొత్త ధోరణులకు కారణమవుతున్నాయి. దీంతో సంప్రదాయ ఎంబీఏలకు మించిన నైపుణ్యాలను కలిగిన కొత్త మేనేజర్లను కార్పొరేట్ రంగం కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎంబీఏలో సరికొత్త స్పెషలైజేషన్స్ వస్తున్నాయి. వాటిపై అవగాహన ఉంటే తగినదాన్ని ఎంపిక చేసుకోవచ్చు.



# నయా ఐచ్ఛికాలతో నవీన ఎంబీఏ!

రెండేళ్ల కాలవ్యవధి గల కోర్సు మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ). ప్రథమ, ద్వితీయ సెమిస్టర్లలో విద్యార్థులు మేనేజ్‌మెంట్ విద్య ప్రాథమిక విషయ పరిజ్ఞాన (కోర్) సబ్జెక్టులైన నిర్వహణ సూత్రాలు, హ్యూమన్ రిసోర్సెస్, స్టాటిస్టిక్స్, ఆర్థికశాస్త్రం, ఆపరేషన్ మేనేజ్‌మెంట్, ఆర్థిక నిర్వహణ, మార్కెటింగ్ సబ్జెక్టులను అభ్యసిస్తారు. ప్రాథమిక సబ్జెక్టులు విద్యార్థులకు మేనేజ్‌మెంట్ భావనలు, సిద్ధాంతాల పట్ల పటిష్ఠమైన పునాదిని వేస్తాయి. మొదటి ఏడాది పూర్తిచేసిన వారు రెండో సంవత్సర ప్రవేశానికి ముందు స్పెషలైజేషన్ను ఎంపిక చేసుకోవచ్చు.

ఎంబీఏను ఎంచుకున్నవారు ముందు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. ఇది ఇతర పీజీ కోర్సుల్లా కాకుండా మల్టీ డిసిప్లినరీ కోర్సు. కాబట్టి, విద్యార్థి వివిధ కోణాల నుంచి ఆలోచించగల తత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలి. అసలు విద్యార్థి ఎంబీఏ జీవితం కళాశాల ఎంపిక నుంచి ప్రారంభమవుతుంది. కాబట్టి మెరుగైన బి స్కూల్/ కళాశాలను ఫ్యాకల్టీ, మౌలిక సదుపాయాలు, పూర్వవిద్యార్థుల నియామకాలు, కంపెనీల రిక్రూట్‌మెంట్ ఆధారంగా ఎంచుకోవాలి. విద్యార్థి చురుకుగా, వివిధ కమిటీల స్థాపనలో, కమిటీల్లో ఉదాహరణకు- ప్లేస్‌మెంట్ కమిటీ, మేనేజ్‌మెంట్ ఫెస్ట్ కమిటీల్లో ఆక్టివ్ మెంబర్‌గా ఉండాలి.

మొదటి సంవత్సరం నుంచే విద్యార్థి పాఠాలతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సమకాలీన అంశాలపట్ల అవగాహన పెంచుకోవాలి. డిబేట్లు, క్విజ్ పోటీల్లో మొదటి నుంచీ చురుగ్గా పాల్గొనాలి. సీనియర్లు, కళాశాల పూర్వ విద్యార్థులతో సత్సంబంధాలు పెంచుకోవడం ద్వారా రిక్రూట్‌మెంట్‌లో ముందడుగు వేయొచ్చు. నెట్‌వర్క్ కూడా అభివృద్ధి చెందుతుంది. ఎంబీఏ విద్యార్థులకు నెట్‌వర్క్ ఎంతో అవసరం కూడా.

## వినూత్న ధోరణులు

ఎంబీఏ విద్య ప్రపంచీకరణ, కొత్త పరిణామాలు, చట్టాలు, టెక్నాలజీ మేళవింపుతో కొత్త పోకడలు సంతరించుకుంటూనే ఉంటుంది. కొత్తగా ఈ రంగంలో డేటా అనలిటిక్స్/ డేటా సైన్స్ తమదైన ముద్ర వేస్తున్నాయి. వివిధ కొత్త స్పెషలైజేషన్లూ అందుబాటులోకి వస్తున్నాయి. మూక్స్ డిజిటల్ విస్ఫోటాన్ని ఎంబీఏలో సృష్టిస్తున్నాయి. ఈ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డీప్ లర్నింగ్ టెక్నిక్‌లు నిర్ణయాలు తీసుకోవడంలో దోహదపడుతున్నాయి. కాబట్టి విద్యార్థులు ఈ రంగాల్లోనూ తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలి. ముఖ్యంగా ఇంటర్న్‌షిప్‌ల గురించి తెలుసుకుంటూ, తమకు తగ్గవాటిని చేస్తుండాలి.

## సరికొత్త ఉద్యోగాలు పొందాలంటే..?

సానుకూల జీడీపీ అంచనాలు, స్టాక్ మార్కెట్ల బుల్ ట్రెండ్, అనుకూల వ్యాపారావకాశాల వల్ల ఇండస్ట్రీలో హైరింగ్ పెరిగింది. తరగతికే పరిమితం కాకుండా ఇంటర్న్‌షిప్‌లు, స్టార్టప్‌ల ద్వారా తమ కొత్త ఆలోచనలకు కార్యరూపం ఇవ్వొచ్చు. ఎంబీఏ చదివినవారు ఉద్యోగం చేయడానికే కాకుండా ఉద్యోగకల్పన ఇవ్వగల ఆలోచనలకూ పదును పెట్టగలగాలి. కార్పొరేట్ రంగంలో పైకి రావాలనుకునేవారు బృందంలో పనిచేసే నేర్పు, నాయకత్వ లక్షణాలతోపాటు తమ స్పెషలైజేషన్‌లో సాంకేతిక నైపుణ్యాలనూ అభివృద్ధి చేసుకోవాలి.

బిజినెస్ అనలిస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్, డేటా అనలిస్ట్, ఆంత్రప్రెన్యూర్ అడ్వైజర్, అండర్ రైటర్, ప్రొడక్ట్ అనలిస్ట్ వంటి కొత్త తరహా ఉద్యోగాలకు ఎంబీఏ ప్రాతిపదికగా ఉంటోంది. ఈ ఉద్యోగాలకు అర్హత సంపాదించాలనుకునేవారు.. కోర్సు పూర్తయ్యేలోగా నిర్దిష్టంగా కొన్ని చేయాల్సి ఉంటుంది.

కంపెనీల్లో చోటు చేసుకుంటున్న మార్పులు, ప్రపంచీకరణ, అధిక పోటీతత్వం కారణంగా కొత్త/ నూతన తరహా ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయి.

- బిజినెస్ అనలిస్ట్‌గా ఉద్యోగాన్ని పొందాలనుకునేవారు ఆపరేషన్స్, మార్కెటింగ్ స్పెషలైజేషన్‌ను ఎంచుకుంటే మంచిది.
- ప్రొడక్ట్ అనలిస్ట్ అవ్వాలనుకునేవారు మార్కెటింగ్, కన్సల్టెన్సీ/ ఆపరేషన్స్‌ను ఎంచుకోవచ్చు. డిగ్రీలో ఇంజినీరింగ్ చదివినవారికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.
- ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్, అండర్ రైటర్ ఉద్యోగాలు ప్రతి ఎంబీఏ ఫైనాన్స్ విద్యార్థి స్వప్నం. కానీ ఈ రోల్‌ను సాధించాలంటే టాప్ టైర్ బిజినెస్ స్కూల్స్ విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ రంగంలో రాణించాలంటే సీఎఫ్ఏ, సీపీఏ, జీఏఆర్‌పీ వారు అందించే ఎఫ్ఆర్ఎం కోర్సులను చేయడం అవసరం.


ప్రొ. బి. రాజశేఖర్
డీన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్
హెచ్.సి.యు.

- డేటా అనలిస్ట్ కావాలనుకునే వారు డేటా అనలిటిక్స్/ బిజినెస్ అనలిటిక్స్‌లను ఎంచుకుని స్టాటిస్టిక్స్, బిగ్‌డేటా టూల్స్ అయిన ఆర్, పైథాన్, ఎస్ఏఎస్, మ్యాట్‌ల్యాబ్ వంటి టూల్స్‌పై పట్టు సాధించాలి.
- ఆంత్రప్రెన్యూర్ అడ్వైజర్‌గా రాణించాలంటే కన్సల్టెన్సీ, మార్కెటింగ్ లేదా ఆపరేషన్స్ స్పెషలైజేషన్‌ను ఎంచుకోవాలి. సాధారణంగా అడ్వైజర్/ కన్సల్టెంట్ రోల్స్ టాప్ టైర్ 'బి' స్కూల్ విద్యార్థులకు దొరుకుతాయి. విద్యార్థి దశలోనే ఇంటర్న్‌షిప్ చేయడం, కొత్త టూల్స్ నేర్చుకోవడం ద్వారా తాము ఎంచుకున్న రంగంలో స్థిరపడొచ్చు.

ప్రముఖ బీ స్కూల్సులో ఆధునిక స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ప్రాధాన్యం దృష్ట్యా హెచ్‌సీయూ, ఐపీఈ, సీబీఐటీ లాంటి సంస్థల్లో వీటిని ప్రవేశపెడుతున్నారు. సాధారణ మేనేజ్‌మెంట్ కళాశాలల్లో చదివేవారు కూడా ఆన్‌లైన్ ద్వారా నూతన స్పెషలైజేషన్లకు సంబంధమున్న కోర్సులను అభ్యసించవచ్చు.

# విభిన్న స్పెషలైజేషన్లు

**మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్సెస్, ఫైనాన్స్, ఆపరేషన్స్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లే కాకుండా ఎంబీఏలో ఎన్నో విభిన్న, కొత్త స్పెషలైజేషన్లున్నాయి. వాటిలో కొన్ని..**

## అనలిటిక్స్



ప్రస్తుత పోటీ ప్రపంచంలో అంకెలు, డేటా పాత్ర చాలా కీలకం. ప్రతి వ్యాపార సంస్థకూ వివిధ నిర్ణయాలు తీసుకోవడంలో డేటా కలెక్షన్, ఇంటర్‌ప్రిటేషన్, కండెన్సింగ్ ఆఫ్ డేటా చాలా విలువైంది. ఇటీవలి కాలంలో అనలిటిక్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈ రంగం అందిస్తున్న ఉన్నత వేతనాలు, విరివిగా ఉన్న ఉద్యోగావకాశాలే ఇందుకు కారణం.

గ్రాడ్యుయేషన్‌లో మేథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్‌సైన్స్, బీటెక్ చేసినవారు ఎంబీఏలో దీన్ని ఎంచుకోవడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవచ్చు. అంకెలపట్ల మక్కువ, త్వరగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, మేథమేటికల్ స్కిల్స్, చురుకుదనం, కోడింగ్ నైపుణ్యాలు గల అభ్యర్థులకు ఇది తోడ్పడుతుంది. యాడ్‌ఆన్ కోర్సులైన ఆర్ సాఫ్ట్‌వేర్, హడూప్, పైథాన్, బిగ్‌డేటా, అడ్వాన్స్‌డ్ స్టాటిస్టిక్స్ వంటి కోర్సులను కోర్స్‌ఎరా, ఎడెక్స్ వెబ్‌సైట్లలో నేర్చుకోవచ్చు.

ఎంబీఏ అనలిటిక్స్ పూర్తి చేసినవారికి డేటా అనలిస్ట్, డేటా సైంటిస్ట్, బిగ్‌డేటా కన్సల్టెంట్, డేటా ఆర్కిటెక్ట్, బిజినెస్ అనలిస్ట్ వంటి ఉద్యోగావకాశాలు ఉన్నతవేతనంతో దేశవిదేశాల్లో అందుబాటులో ఉన్నాయి. 2020 నాటికి మనదేశంలో అయిదు లక్షలమంది డేటా అనలిస్టుల అవసరం ఉందని అంచనా.

## బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్




దేశంలో బీమా, ఇన్సూరెన్స్ రంగాలు పరివర్తన దశలో ఉన్నాయి. గతంతో పోలిస్తే నిరుద్యోగం తగ్గుముఖం పట్టడం, ఉద్యోగులకు మంచి జీతాలు రావడం వల్ల ప్రజల్లో పొదుపు పట్ల ఆసక్తి పెరిగింది. ఏదైనా డిగ్రీ చేసిన అభ్యర్థులు ఈ ఐచ్ఛికాన్ని ఎంచుకోవచ్చు. ముఖ్యంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, చలాకీగా పనిచేసే తత్వం, అంకెలపట్ల ఆసక్తి, కస్టమర్ మేనేజ్‌మెంట్, అమ్మకపు నైపుణ్యాలను విద్యార్థులు కలిగివుండాలి. బ్యాంకింగ్ రెగ్యులేషన్స్, ఫండ్ మేనేజ్‌మెంట్, ఇన్సూరెన్స్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ సర్వీసెస్, కార్పొరేట్ బ్యాంకింగ్, ట్రేడ్ ఫైనాన్స్ వంటి సబ్జెక్టులను విద్యార్థులు చదువుతారు.

ఉద్యోగావకాశాలపరంగా అభ్యర్థులకు పర్సనల్ ఫైనాన్షియల్ అడ్వైజర్, ఫండ్ మేనేజర్స్, బ్యాంకింగ్ స్పెషలిస్ట్, సిప్ అడ్వైజర్, రిస్క్ మేనేజర్, ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో ప్రొబేషనరీ ఆఫీసర్, స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులకు బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ అభ్యర్థులకు అవకాశాలున్నాయి.

## కన్సల్టింగ్



ప్రతి వ్యాపార సంస్థ తమ నిర్ణయాలను తీసుకునే క్రమంలో అనుభవజ్ఞుడైన వ్యక్తి లేదా కన్సల్టెంట్ సలహాలు, సూచనలను తీసుకుంటుంది. కన్సల్టెంట్ సంబంధిత రంగంలో విశేష అనుభవం, జ్ఞానం, లోతుగా అధ్యయనం చేసే నేర్పరితనం, స్పష్టత, పోటీ తట్టుకుని వ్యాపారం చేయగలిగిన సామర్థ్యం, రిస్క్ మిటిగేషన్ వంటి నైపుణ్యాలు ఉండాలి. ఐటీ, హెచ్ఆర్, ఫైనాన్స్, టాక్స్, స్ట్రాటజీ, స్టార్టప్ కన్సల్టింగ్ వంటి వాటిల్లో తమకంటూ ఒక రంగంలో ప్రత్యేకతను ఏర్పరచుకోవాలి. మంచి బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ కన్సల్టింగ్ చేసినవారికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బూజ్, మెకిన్సే కన్సల్టింగ్, ఏటీ కార్నీ వంటి సంస్థలు ఎర్రతివాచీ పరుస్తున్నాయి.

## ఆంత్రప్రెన్యూర్‌షిప్



ఉద్యోగం కాదు.. తమ ఆలోచనలను వ్యాపార రూపంలో కార్యరూపం దాల్చుకోవాలనుకునే వారు ఈ ఐచ్ఛికాన్ని ఎంచుకోవచ్చు. తద్వారా తమ కలలను సాకారం చేసుకోవచ్చు. ముఖ్యంగా కుటుంబ వ్యాపార నేపథ్యం, కొనసాగింపు, అభివృద్ధి చేయాలనుకునేవారు దీన్ని ఎంచుకోవచ్చు. దేశాభివృద్ధిలో ఆంత్రప్రెన్యూర్ల పాత్ర విడదీయలేనిది. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఫండింగ్, ఏంజిల్ ఇన్వెస్టింగ్ వంటివి యువతను తమ సొంత సంస్థలు నెలకొల్పేలా ప్రేరేపిస్తున్నాయి.

సృజనాత్మకత, రిస్క్ టేకింగ్, పీపుల్ స్కిల్స్, దూరదృష్టి, అపజయాలకు కుంగిపోని మనస్తత్వం, పట్టుదల వంటి లక్షణాలున్నవారు దీన్ని ఎంచుకోవడానికి అర్హులు. దీన్ని పూర్తిచేసిన వారు స్టార్టప్స్, కుటుంబ వ్యాపారం, సొంత సంస్థలను నెలకొల్పుకోవచ్చు. ఆంత్రప్రెన్యూర్‌గా రాణించవచ్చు.

## రిటైలింగ్



వేగంగా మార్పులు చెందుతున్న రంగాల్లో రిటైలింగ్ మొదటి వరుసలో ఉంటుంది. విరివిగా ఉద్యోగావకాశాలూ అందిస్తున్నదీ రంగం. మనదేశంలో టాటా, బిర్లా, అంబానీ, అదానీలు రిటైలింగ్‌లో తమకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. సేల్స్, అడ్వర్టైజింగ్, మార్కెట్ రిసెర్చ్, కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ పట్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులకు అవకాశాలు పుష్కలం. వినియోగదారుడు కొత్తదనాన్ని ఎప్పుడూ కోరుకుంటాడు. ఆ కొత్తదనాన్ని అందించగలిగే నైపుణ్యం ఉన్నవారు ఈ రంగంలో రాణిస్తారు.

మర్చెండైజింగ్, రిటైల్ మేనేజ్‌మెంట్, ఎక్స్‌పీరియన్స్ మేనేజ్‌మెంట్, స్టోర్ ఆప్టిమైజేషన్, కస్టమర్ సైకాలజీ వంటి సబ్జెక్టులను విద్యార్థులు అభ్యసిస్తారు. క్రియేటివ్ అడ్వర్టైజింగ్ హెడ్, రిటైల్ మేనేజర్, కస్టమర్ రిలేషన్ మేనేజర్, బ్రాండ్ స్పెషలిస్ట్ పోస్టులుంటాయి. ఈ-కామర్స్ రంగంలోనూ అవకాశాలుంటాయి. విద్యార్థులు సిక్స్ సిగ్మా, లీడ్ మేనేజ్‌మెంట్, క్వాలిటీ మేనేజ్‌మెంట్ వంటి యాడ్ ఆన్ కోర్సులను చేసి తమ అవకాశాలను మెరుగుపరచుకోవచ్చు.

# Creature comfort తెలుసా!

**ఉద్యోగాల నిమిత్తం నగరాలకు వెళ్లడం.. అక్కడ ఉండటానికి మంచి ప్రదేశాలను కోరుకోవడం సహజమే. ఈ సౌకర్యవంతమైన పరిస్థితులను వివరించడానికి ఇంగ్లిష్‌లో ఒక వ్యక్తీకరణ ఉంది. ఏమిటది?**

**Govind:** I am still on the lookout for a place which gives me creature comfort. I am tired of living in cramped places (ఇంకా నేను వెదుకుతూనే ఉన్నాను, నేను సుఖంగా జీవించగల చోటు కోసం. నాకు విసుగెత్తి పోయింది, ఇరుకు చోట్లలో ఉండటం).


ఎం. సురేశన్

**Eswar:** You can't find it so easily in this congested city, unless you go to the outskirts of the city – very difficult to live in the city, if, as you say you want creature comfort (ఈ ఇరుకు నగరంలో నీకటువంటి ఇల్లు దొరకడం కష్టం, నువ్వు ఇష్టపడితే నగర శివార్లలో తప్ప).

**Govind:** Oh, let me tell you. Yesterday I ran into our friend Sudhakar, after a long time. You know he always talks shop and never about general matters. He bored me to death with what he does in his office, and how his boss appreciated him for his promptness in doing work (నీతో చెప్పాలో విషయం. చాలా కాలం తరువాత నేను మన స్నేహితుడు సుధాకర్‌ను అనుకోకుండా కలుసుకున్నాను. అతను తన ఆఫీసులో ఎలా పని చేస్తున్నదీ, తన బాస్ తనను ఎలా మెచ్చుకున్నదీ చెప్పి నన్ను విసుగెత్తించాడు).

**Eswar:** He never gives a heads up call about general information. That is the trouble with him. He always tires us (వాడెప్పుడూ అంతే. మామూలు విషయాల గురించి చెప్పడు. అదే వాడితో వచ్చిన చిక్కు. ఎప్పుడూ మనల్ని విసిగిస్తాడు).

**Govind:** I lost all the joy of meeting him after a long time. He never talks of anything but his job (చాలాకాలం తరువాత అతన్ని కలుసుకున్న సంతోషం మొత్తం పోయింది. ఎంతసేపూ తన ఉద్యోగం గురించి తప్ప ఇక దేని గురించీ మాట్లాడడు).

**Eswar:** He is always like that. That is why I always avoid him (వాడెప్పుడూ అంతే. అందుకనే వాడిని తప్పించుకుని తిరుగుతాను నేను).

### MODERN ENGLISH USAGE

**Now let us look at the expressions from the conversation above:**

**1. Creature comfort =** Things which make us feel comfortable (మనల్ని సుఖవంతంగా చేసే పరిస్థితులు)

**Sairam:** You know I have been transferred to this place recently. Can you tell me a place where I can live comfortably? (నీకు తెలుసు కదా, ఈమధ్యనే ఈ చోటికి బదిలీ అయ్యానని. ఎక్కడైనా సుఖంగా బతికే చోటును చెప్పగలవా?)

**Dinakar:** If you insist on creature comfort, the best place for you is the outskirts of the city. That is where you feel happy and peaceful (నీకు అంత సౌఖ్యంగా ఉండే చోటు కావాలంటే నగర శివార్లకు వెళ్లాల్సిందే. అక్కడే నీకు సంతోషంగా, ప్రశాంతంగా ఉంటుంది).



**2) Heads up call =** Give information about something (ఒక విషయాన్ని గురించిన సమాచారాన్ని ఇవ్వడం)

**Sridhar:** I am leaving for Hyderabad in three days. You said you had work there. Will you accompany me? (మూడు రోజుల్లో నేను హైదరాబాద్ వెళ్తున్నా. నీకేదో పని ఉందని చెప్పావు కదా? నువ్వూ నాతో వస్తావా?)

**Ravi:** Give me a heads up call about when exactly you are leaving. I will go with you too (నువ్వెప్పుడు వెళ్లేది నాకు కచ్చితంగా చెప్పు. నేనూ నీతో వస్తాను).

ఈ 'creature comfort', Heads up call అనేవి ఇప్పుడిప్పుడే వాడుకలోకి వస్తున్న వ్యక్తీకరణలు. వీటిని తెలుసుకోవడం అవసరం.

# నోటీస్ బోర్డు

### ● ప్రభుత్వ ఉద్యోగాలు

**మహిళా డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీ**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. **పోస్టులు:** గెస్ట్ ఫ్యాకల్టీ **ఖాళీలు:** నిబంధనల ప్రకారం. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో 55శాతం మార్కులతో పీజీ, నెట్/ స్లెట్/ సెట్/ ఎంఫిల్/ పీహెచ్‌డీ. తెలంగాణలో 5, 6 జోన్లకు చెందిన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. **ఎంపిక:** విద్యార్హతలు, రాతపరీక్ష, డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా.
**రాతపరీక్ష తేది:** 01.07.2018
**దరఖాస్తు:** ఆన్‌లైన్. **చివరి తేది:** 28.06.2018
**వెబ్‌సైట్:** http://www.tswreis.in/

**డీఆర్‌డీఓలో సైంటిస్ట్ పోస్టులు**

**సంస్థ:** డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), దిల్లీ. **పోస్టు:** సైంటిస్ట్ **ఖాళీలు:** 19
**అర్హత:** మెకానికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ, గేట్ స్కోరు. **వయసు:** 28 ఏళ్లకు మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
**దరఖాస్తు:** ఆన్‌లైన్ **దరఖాస్తు ఫీజు:** రూ.100
**చివరి తేది:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ (16-22 జూన్ 2018)లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 21 రోజుల్లోపు. **వెబ్‌సైట్:** https://rac.gov.in/

**ఎన్ఐఆర్‌డీపీఆర్, హైదరాబాద్**

**సంస్థ:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్), హైదరాబాద్. **పోస్టులు:** థీమాటిక్ ఎక్స్‌పర్ట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ తదితరాలు (కాంట్రాక్టు). **ఖాళీలు:** 15 **వర్క్ లోకేషన్:** డీడీయూజీకేవై డివిజన్, ఎన్ఐఆర్‌డీపీఆర్, హైదరాబాద్/ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, న్యూదిల్లీ. **అర్హత, వయసు, ఎంపిక:** ఎన్ఐఆర్‌డీపీఆర్ నిబంధనల ప్రకారం.
**దరఖాస్తు:** ఆన్‌లైన్ **చివరి తేది:** 29.06.2018, http://nird.org.in/

### ● ప్రవేశాలు

**తెలంగాణలో పారా మెడికల్ కోర్సులు**

తెలంగాణ స్టేట్ పారామెడికల్ బోర్డు 2018-19 విద్యా సంవత్సరానికిగానూ రాష్ట్రంలోని వివిధ పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటన విడుదల చేసింది. **కోర్సులు:** మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఆప్టోమెట్రీ టెక్నీషియన్ తదితర పారా మెడికల్. **కాలవ్యవధి:** 2 సంవత్సరాలు.
**మొత్తం సీట్ల సంఖ్య:** 33,871 (ప్రభుత్వ శిక్షణ సంస్థల్లో 591, ప్రైవేటులో 33,280) **అర్హత:** ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత (బైపీసీ అభ్యర్థులకు ప్రాధాన్యం).
**ఎంపిక:** అకడమిక్ ప్రతిభ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్.
**చివరి తేది:** ప్రభుత్వ శిక్షణ సంస్థలకు 09.07.2018, ప్రైవేటు సంస్థలకు 12.07.2018. **వెబ్‌సైట్:** http://www.tspmb.telangana.gov.in/

### ● వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**ఐఆర్‌సీటీసీలో సూపర్‌వైజర్లు**

**సంస్థ:** ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్‌సీటీసీ) సౌత్ జోన్.
**పోస్టు:** సూపర్‌వైజర్ (హాస్పిటాలిటీ) (ఒప్పంద ప్రాతిపదికన) **ఖాళీలు:** 120
**అర్హత:** హాస్పిటాలిటీ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో బీఎస్సీతోపాటు రెండేళ్ల పని అనుభవం. **వయసు:** 30 ఏళ్లు మించకూడదు.
**ఇంటర్వ్యూ తేదీలు-వేదికలు:** ఐహెచ్ఎం చెన్నైలో జూన్ 25, ఐహెచ్ఎం బెంగళూరులో జూన్ 27, ఐహెచ్ఎం త్రివేండ్రంలో జూన్ 29.
**వెబ్‌సైట్:** http://www.ihmchennai.org/

మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు